



మాట్లాడుతున్న
కలెక్టర్ ఆర్వీ కర్ణన్

■ కలెక్టర్ ఆర్వీ కర్ణన్



పాల్గొన
ఎన్‌సీసీ కేడెట్ల

# ఎన్‌సీసీతోనే క్రమశిక్షణ, సేవాగుణం

**మంచిర్యాల స్పోర్ట్స్:** ఎన్‌సీసీలో చేరడం వల్ల విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు సేవాగుణం అలవడుతుందని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. మంచిర్యాలలోని జడ్పీ బాలుర పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఎన్‌సీసీ ఆవిర్భావ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జెండా ఎగరేశారు. అనంతరం కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కేడెట్లనుద్దేశించి మాట్లాడారు. ఎన్‌సీసీలో చేరడం విద్యార్థులు అదృష్టంగా భావించాలన్నారు. తాను కూడా ఎన్‌సీసీ కేడెట్‌నేనని గుర్తుచేస్తూ వారిని ఉత్తేజపరిచారు. పాఠశాలస్థాయిలో ఎన్‌సీసీ గ్రూప్‌నకు కెప్టెన్‌గా చేశానన్నారు. పాల్గొనే ప్రతి ఒక్కరికీ నాయకత్వ లక్షణాలు అలవాటుపడుతాయని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన వారికి నేరుగా ఎన్డీఏ పరీక్షకు అవకాశం కల్పిస్తారన్నారు. తద్వారా అధికారి కేడర్ పోస్టుకు ఎంపికయ్యే అవకాశముంటుందని పేర్కొన్నారు. పరేడ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని సూచించారు. ఎన్‌సీసీలో ఏ, బీ, సీ ధ్రువీకరణపత్రాలుంటాయనీ, వీటి ద్వారా ఉన్నత విద్యలోనూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్ ఉంటుందన్నారు. అనంతరం లెఫ్టినెంట్ అధికారి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. మంచిర్యాల డిగ్రీ కళాశాల కేడెట్లకు మంచి పేరుందన్నారు. ఇప్పటి దాకా ఆరుగురు కళాశాల విద్యార్థులు రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొన్నారని తెలిపారు. సీనియర్ ఎన్‌సీసీ అధికారి కొండపల్లి సహదేవ్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలోని ఎన్‌సీసీ ట్రూప్స్, కేడెట్లు, వారి ప్రతిభ గురించి వివరించారు. 2011లోనే ఎన్‌సీసీ బెటాలియన్ మంచిర్యాలకు మంజూరైందన్నారు. స్థలం లేకపోవడంతో ముందుకుసాగలేదని పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్ కర్ణన్‌కు విన్నవించగా, స్థలం కేటాయించేందుకు కృషిచేస్తామని హామీఇచ్చారన్నారు. అనంతరం ఎన్‌సీసీలో ప్రతిభ చూపిన వివిధ పాఠశాల లు, కళాశాలల కేడెట్లకు కలెక్టర్ కర్ణన్ పతకాలు అందించారు. ఈ సందర్భంగా కేడెట్లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మంచిర్యాల మండల విద్యాశాఖాధికారి పారువెల్లి ప్రభాకర్‌రావు, ప్రధానోపాధ్యాయులు శారద, అలీస్ మాధురి, ఎన్‌సీసీ అధికారులు స్వరూపరాణి, ఆనందరావు, శ్రీనివాస్, రాజానందం, రాజ్‌కుమార్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీలో ప్రతిభచూపిన కేడెట్‌ను
అభినందిస్తున్న కలెక్టర్

Librarian
... College

# ఎన్‌సీసీ కేడెట్లు సైనికులతో సమానం

• కలెక్టర్ ఆర్వీ కర్ణన్




మంచిర్యాల స్పోర్ట్స్: ఎన్‌సీసీ కేడెట్లు దేశరక్షణలో భాగస్వాములైన సైనికులతో సమానమని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 68వ ఎన్‌సీసీ స్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్‌సీసీలో చేరిన విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు దేశభక్తి పెంపొందుతుందన్నారు. పాఠశాల స్థాయిలోనే చేరిన వారు భావిభారత పౌరులుగా తయారవుతారన్నారు. తాను కూడ విద్యార్థి దశలో ఎన్‌సీసీలో చేరినట్లు గుర్తుచేశారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్టు ఉన్నత చదువులో చేరడానికి, ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా జాతీయస్థాయిలో ఆర్మీ, నేవీ, వైమానిక దళాల్లో సైతం చేరడానికి ఎన్‌సీసీ సర్టిఫికెట్టు బాగుంటుందన్నారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ నారాయణరెడ్డి, ఎంఈవో పారువెల్లి ప్రభాకర్‌రావు ఉన్నారు.





కేడెట్లకు జ్ఞాపిక అందచేస్తున్న పాలనాధికారి ఆర్వీ కర్ణన్

# ఎన్‌సీసీ కేడెట్ దేశ సైనికుడితో సమానం

## జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్

**మంచిర్యాల అర్బన్, న్యూస్‌టుడే:** ప్రతి ఎన్‌సీసీ క్యాడెట్ దేశ సైనికుడితో సమానమని జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పాఠశాల స్థాయిలో క్యాడెట్‌గా పనిచేశానని, క్రమశిక్షణ, పట్టుదలకు ఎన్‌సీసీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉన్నత విద్యతోపాటు ఉద్యోగ రంగంలో ఎన్‌సీసీ ద్వారా ప్రత్యేక కోటాతో విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం కేడెట్లకు జ్ఞాపికలను అందచేసి అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్‌రావు, ఎన్‌సీసీ అధికారులు సహదేవ్, స్వరూపరాణి, శ్రీనివాస్, కుమార్, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
మంచిర్యాల
బుధవారం 30 నవంబరు 2016 16 పేజీలు

## 2న మంచిర్యాలలో ఉద్యోగమేళా

**మంచిర్యాల అర్బన్, న్యూస్‌టుడే:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో డిసెంబరు 2న ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. నారాయణరెడ్డి తెలిపారు. బిగ్‌సీ, ఈక్విటీ గ్రూప్, విన్నూ ఫెర్టిలైజర్స్, హెటెరోడ్రగ్స్‌తో పాటు పలు సంస్థల్లో ఉద్యోగ నియామకాలకు మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మేళాలో పదో తరగతి, ఆపై విద్యార్హతలు కలిగిన నిరుద్యోగులు తమతమ ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలలోపు హాజరుకావాలని పేర్కొన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

12
మన మంచిర్యాల
సాక్షి
మంచిర్యాల
బుధవారం | నవంబర్ | 30 | 2016



## 2న జాబ్‌మేళా

**మంచిర్యాల సిటీ:** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 2న అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

ఆంధ్రజ్యోతి
మంచిర్యాల
4
మంచిర్యాల | బుధవారం 30 నవంబరు 2016

ఆంధ్రజ్యోతి
మంచిర్యాల
4
మంచిర్యాల । శుక్రవారం 2 డిసెంబరు 2016
మంచిర్యాల । దండేపల్లి । లక్షెట్టిపేట । నస్పూర్ । హాజీపూర్ । జన్నారం

# నేడు ఐటీడీఏ ఆధ్వర్యంలో జాబ్‌మేళా..

**మంచిర్యాల అర్బన్:** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జీ స్వర్ణలత తెలిపారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన బిగ్‌సీ, హెట్రో, వినూత్న ఫర్టిలైజర్స్, గ్రూప్-4 సెక్యూరిటీ, శుభగృహ, స్టేట్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్, ఇన్నోడ్ సోర్స్, లైఫ్ సర్కిల్, హెల్త్ కేర్, మరియు కార్వన్, కాల్ సెంటర్ సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. సుమారు 1000 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని, ఎంపిక చేయబడిన వారికి 8 వేల నుంచి 15 వేల వరకు జీతభత్యాలు ఇవ్వబడతాయని వారు తెలిపారు. ఎంపిక కానటువంటి 90 రోజుల ఉచిత శిక్షణ ఇస్తూ ఉచిత బోజన వసతి కల్పించి శిక్షణ అనంతరం హైదరాబాద్‌లో ఉద్యోగం కల్పిస్తారని తెలిపారు. అభ్యర్థులు శుక్రవారం ఉదయం 10 గంటలకు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని నిర్వాహకులు తెలిపారు.



జన్నారం : ర్యాలీ తీస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు



గూడెం (దండెపల్లి)లో..




లక్షెట్టిపేటరూరల్ : ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

# ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

- వ్యాధి నిర్మూలన దినోత్సవంలో వైద్యాధికారులు, నాయకులు
- పలుచోట్ల అవగాహన ర్యాలీలు

**మంచిర్యాల స్పోర్ట్స్ :** ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలనీ, వ్యసనాలకు దూరంగా ఉండాలని వైద్యాధికారులు, నాయకులు పిలుపునిచ్చారు. అంతార్జాతీయ ఎయిడ్స నిర్మూలన దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. మంచిర్యాలలోని ప్రభు త్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్‌పై కాలేజ్‌రోడ్‌లో అవగాహన ర్యాలీ తీశారు. ఈ ప్రిన్సిపాల్ రచన, అధ్యాపకులు ప్రేమ లత, రుద్రా ని తదితరులున్నారు. మంచిర్యాల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ర్యాలీ తీశారు. వైస్ ప్రిన్సిపాల్ జైకిష న్‌ఓజా, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు శ్రీనివాస్, అంజనేయులు, మహేష్ తదితరులున్నారు.

**జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో గురు వారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీతీశారు. ఇందులో టీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ సత్యం, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ముత్యం సతీశ్, ప్రిన్సిపాల్ ఓంప్రకాశ్, ఎన్‌సీసీ అధికారి కట్ట రాజమౌళి, నెమ లికొండ ప్రభాకర్, వైద్య సిబ్బంది తదితరులున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖా నలో ఎయిడ్స నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స నిర్మూలనపై మారు మూల గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎంపీపీ చెట్‌పెల్లి రాజేశ్వరి (దవాఖాన అభివృద్ధి కమిటీ చైర్మన్) మాట్లాడుతూ దవాఖానలో రోగు లకు, గర్భిణులకు మెరుగైన సేవలందించాల న్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మండల తహసీల్దార్ జి సత్యనారాయణ, ఎంపీ డీవో రమేశ్, వైద్యులు సురేశ్, జూవేర అఫ్రీన్, టీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ సత్యం, జనార్దన్, పూర్ణిమాదేవి, అరేల్ల లక్ష్మణ్ ఉన్నారు.

**గూడెం (దండెపల్లి) :** దండెపల్లి మండలం తాళ్ళ పేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆకుల రాజయ్య, వైద్యాధికారిణి కిర్ణ్మయి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, సూపర్ వైజర్ వెంకటేశ్, సిబ్బంది రఘుపతి, మురళి, శ్యామల, సంపూర్ణ, విద్యార్థులున్నారు.

**లక్షెట్టిపేట రూరల్ :** పట్టణంలోని స్థానిక ఆర్ కే




మంచిర్యాల స్పోర్ట్స్ : ర్యాలీ తీస్తున్న మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

టెక్నో పాఠశాల విద్యార్థులు ర్యాలీ తీశారు.

దీనిలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మోహన్, ఎస్ఐ సమ్మయ్యపోలీసు సిబ్బందిని కలిసి వారికి రెడ్ రిబ్బన్స్ అందజేశారు. లక్షెట్టిపేట సీఐ మోహన్ మాట్లాడుతూ ఎయిడ్స నిర్మూ లించి, సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిన్సిపాల్, కరస్పాండెంట్ కమలాకర్ ఉపాధ్యాయులు కొట్టె వెంకటేశ్, రాజ్‌కుమార్, నరేశ్, మౌనిక, కళ్యాణి, విద్యార్థులున్నారు.

# నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

**● జాబ్ మేళాలో ఎమ్మెల్యే దివాకర్‌రావు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

**మంచిర్యాల అర్బన్ :** ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు పొందేందుకు రికమండేషన్లు, డబ్బులకు కాలం చెల్లిందని, అభ్యర్థుల నైపుణ్యాన్ని బట్టే ఎంపిక జరుగుతుందని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. మంచిర్యాలలో వివిధ ప్రైవేట్ కంపెనీల సౌజన్యంతో శుక్రవారం గిరిజన అభివృద్ధిశాఖ జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల కాలంలో పైరవీలతో ప్రతిభ గల అభ్యర్థులకు న్యాయం జరగలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభ్యర్థుల నైపుణ్యం ఆధారంగానే ఉద్యోగాల ఎంపిక జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలంలో 45 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో లక్ష ఉద్యోగాలు ప్రైవేట్ రంగంలో భర్తీ అవుతాయని, విద్యార్థులు సాంకేతిక నెపుణ్యం పొందాలన్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. డిగ్రీ కళాశాలలో రాష్ట్రానికి చెందిన 9 కంపెనీలు ఉద్యోగాల ఎంపికకై హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఓజా, జేడీఎం హరికృష్ణ, ప్లేస్‌మెంట్ మేనేజర్ నాగభూషణం. డీపీఎం స్వర్ణలతలు పాల్గొన్నారు. జాబ్‌మేళాలో 200 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 9 కంపెనీలు జాబ్ మేళా నిర్వహించగా సుమారు 1500 మంది హాజరయ్యారు. ఇందులో నుంచి 9 కంపెనీలకు 197 మంది కి ఉద్యోగాలు లభించినట్లు ప్లేస్‌మెం ట్ మేనేజర్ తెలిపారు.

# ఉద్యోగమేళాకు విశేష స్పందన



ఉద్యోగ మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

## ✦ నైపుణ్యం కలిగిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ✦ ఎమ్మెల్యే దివాకర్‌రావు

**మంచిర్యాల అర్బన్, న్యూస్‌టుడే:** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూరు ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన నిరుద్యోగ అభ్యర్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. మేళా ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రెండున్నర సంవత్సరాల కాలంలో సుమారు 40 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. అంతేకాకుండా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడంతో పలు కార్పొరేట్ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయన్నారు. నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ప్రభుత్వరంగంతోపాటు ప్రైవేటురంగంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో మాదిరి ప్రజాప్రతినిధుల సిఫార్సుల ద్వారా ఉద్యోగ నియామకాలు జరగటం లేదని, ప్రస్తుతం ప్రతిభ ఆధారంగా యువత ఉద్యోగాలను సాధిస్తున్నారన్నారు. జిల్లాకేంద్రంలో స్టడీ సర్కిల్‌తో పాటు శిక్షణ సంస్థ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం హైదరాబాద్ నుంచి వచ్చిన హెటిరో డ్రగ్స్, వినూత్న ఫర్టిలైజర్స్, లైఫ్‌సర్కిల్, బిగ్-సి, ఇన్నోసోర్ మార్కెటింగ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఆక్వా గార్డ్ మార్కెటింగ్, ఈక్విటీ గ్రూప్, శుభగృహ మార్కెటింగ్ సెక్యూరిటీ తదితర సంస్థల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆయా సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. తదుపరి ప్రక్రియకు 262 మంది అభ్యర్థులను ఎంపిక చేసి హైదరాబాద్‌కు రావాలని సూచించారు. వజీర్ కంపెనీ, ఓ-2 స్కిల్స్, హెచ్‌ఆర్ ఛాంబర్ సంస్థలలో శిక్షణ ఉపాధికి 254 మంది ఎంపికయ్యారు. కార్యక్రమంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సి హెచ్. నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జైకిషన్ ఓజా, ఐటీడీఏ జేడీఎం హరికృష్ణ, ప్లేస్‌మెంట్ అధికారి నాగభూషణం, డీపీఎం స్వర్ణలత, ఏపీఎంలు రాజేందర్, రాంచందర్, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మంచి అవకాశం



**- రాగుల శ్రీనివాస్, లక్సెట్టిపేట**

ఉద్యోగమేళాలో పాల్గొనడం మొదటిసారి. ఎంబీఏ పూర్తిచేసిన నేను మొదటిసారి ఇంటర్వ్యూలకు హాజరయ్యాను. హైదరాబాద్‌లో కాకుండా ఈ ప్రాంతానికే సంస్థలు రావడం సంతోషకరం. బిగ్-సి వారు చేసిన ఇంటర్వ్యూలో నేను ఎంపికవడం సంతోషంగా ఉంది. అనుభవం కోసమైనా హైదరాబాద్‌కు వెళ్లి పనిచేస్తా.

### చాలా సంతోషంగా ఉంది



**- పూల రాజన్న, మంచిర్యాల**

ప్రస్తుతం నేను ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నా. హెటిరో డ్రగ్స్ ప్రతినిధులు చేసిన ఇంటర్వ్యూలో నేను ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ వచ్చే వేతనం కంటే సంస్థ అందించనున్న వేతనం కాస్త ఎక్కువగానే ఉంది. హైదరాబాద్‌లో కాబట్టి ఖర్చులు కూడా ఎక్కువగానే ఉంటాయి. అయినా గ్రామీణ ప్రాంత యువతకోసం మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహించాలి. స్టడీ సర్కిల్స్, శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేస్తే నైపుణ్యాన్ని మరింత మెరుగుపరచుకునే అవకాశం ఉంటుంది.

### అర్హత ఉన్నా నైపుణ్యం మెరుగవ్వాలి



**నాగభూషణం, ఐటీడీఏ ఉట్నూరు ప్లేస్‌మెంట్ అధికారి**

జిల్లాలోని యువతలో ఉద్యోగాలకు కావాల్సిన అర్హతలు ఉన్నాయి. ఆంగ్లంలో మాట్లాడటం, కంప్యూటర్‌పై సరైన పరిజ్ఞానం లేకపోవడం తదితర కారణాలతో అభ్యర్థులు కార్పొరేట్ ఉద్యోగాలకు ఎంపికవటం లేదు. ఈ మేరకు త్వరలో అభ్యర్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు మూడునెలల పాటు ప్రత్యేక శిక్షణ అందించేందుకు జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్ నేతృత్వంలో కార్యాచరణ చేపట్టనున్నాం. రాబోయే రోజుల్లో జిల్లా అభ్యర్థులు కార్పొరేట్ సంస్థల్లో పెద్దసంఖ్యలో ఉద్యోగాలు పొందగలుగుతారు.



ఉద్యోగమేళాకు హాజరైన నిరుద్యోగ యువతి, యువకులు



పేర్లను నమోదు చేసుకుంటూ..



అభ్యర్థులతో మాట్లాడుతున్న ఓ సంస్థ ప్రతినిధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



ఇంటర్వ్యూకు హాజరైన నిరుద్యోగులు

# నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు

- ప్రజల ఆశయాల మేరకు ప్రభుత్వం కృషి
- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు
- సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

**మంచిర్యాల స్పోర్ట్స్:** తెలంగాణ సర్కారు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నదని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్‌మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అభ్యర్థులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశయాల మేరకు పనిచేస్తున్నదన్నారు. ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల ఆధారంగా నోటిఫికేషన్స్ జారీచేసి, కొన్ని శాఖల్లో ఉద్యోగుల భర్తీ కూడా చేసిందని తెలిపారు. ఈ మధ్యనే గ్రూప్-2, పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఉద్యోగాల భర్తీకి సంబంధించి, రాత పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. సీఎం కే చంద్రశేఖర్‌రావు ప్రత్యేక ప్రణాళిక ద్వారా నిరుద్యోగులకు మేలు కలిగేలా చూస్తున్నారన్నారు. ఈ మధ్యనే ఆయన అధ్యక్షతన పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు అనే అంశంపై సమావేశంలో చర్చించారని చెప్పారు. హైదరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల్లో త్వరలో వివిధ పరిశ్రమలు ప్రారంభించనున్నారనీ, దీంతో నిరుద్యోగులకు ఎంతో లబ్ధిచేకూరుతుందన్నారు. అనంతరం ఐటీడీఏ ప్లేస్‌మెంట్ అధికారి నాగభూషణం మాట్లాడుతూ.. కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ అర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు జాబ్‌మేళా నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 14 ప్రైవేట్ కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. కాగా, ఈ మేగా జాబ్‌మేళాకు భారీ స్పందన లభించింది. మంచిర్యాల చుట్టుపక్క ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువతీ, యువకులు 1050 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 8వ తరగతి నుంచి పీజీ దాకా గల అభ్యర్థులు పాల్గొన్నారు. బీగ్‌సీ, ఈక్విటీ గ్రూప్, ఇనోవోసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, హెటీరో డ్రగ్స్, వినూతన ఫర్టిలైజర్స్, శుభగ్రుహ రియల్ ఎస్టేట్స్, లైఫ్ సర్కిల్ హెల్త్ కేర్ సొల్యూషన్స్, జీ4 సెక్యూరిటీ, కార్ఫోన్ స్టాఫింగ్ సొల్యూషన్స్ కంపెనీలతోపాటు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కంపెనీలు వోటు స్కిల్స్, వజీర్ అడ్వైజర్స్, హెచ్‌ఆర్ చాంబర్స్ కంపెనీలు పాల్గొన్నాయి.

**ఉద్యోగాల ఎంపిక...**


ఇందులో 560 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారి వారి విద్యార్హత, ఉద్యోగానికి అనుగుణంగా వేతనం(రూ.8వేల నుంచి రూ.15వేలు) ఉంటుందని ఆయా కంపెనీల ప్రతినిధులు తెలిపారు. ఈ ఉద్యోగ మేళా కార్యక్రమంలో ఐటీడీఏ ఉద్యోగ మేళా ప్లేస్‌మెంట్ అధికారులు హరికృష్ణ, లక్ష్మిప్రసాద్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, డీఆర్డీఏ జాబ్‌మేళా ఇన్‌చార్జిలు రాంచందర్, రిసోర్స్ పర్సన్లు గురువయ్య, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.




జాబ్‌మేళాకు హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు

# డిగ్రీ విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్

- డిగ్రీ నుంచే పరిశోధనలపై ఆసక్తి
- ప్రతిభ చూపిన విద్యార్థికి నగదు బహుమతి
- వచ్చే విద్యాసంవత్సరం నుంచే ఎగ్జిబిషన్



విద్యార్థులు రూపొందించిన రాకెట్ (ఫైల్)




సైన్స్ ప్రాజెక్టు (ఫైల్)

మంచిర్యాల సిటీ :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించాలని తెలంగాణ కళాశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఎగ్జిబిషన్‌ను వచ్చే విద్యాసంవత్సరం నుంచే ప్రారంభించాలని సూచిస్తూ విద్యాశాఖ కళాశాలల ప్రిన్సిపాళ్లను కోరింది. ప్రదర్శన పోటీలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతిని ఇవ్వడానికి విద్యాశాఖ ముందుకువచ్చింది. తద్వారా డిగ్రీ విద్యార్థికి ఇప్పటి నుంచే పరిశోధనలపై ఆసక్తి పెరుగుతుందని విద్యాశాఖ ఆలోచన. ఇప్పటివరకు కేవలం ఉన్నత పాఠశాలల విద్యార్థులకే పాఠశాల విద్యాశాఖ ప్రతిఏటా ఇన్‌స్పెర్ మేళా పేరిట సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తోంది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మాత్రమే పోటీలను నిర్వహించడం పాఠశాల స్థాయిలో జరుగుతోంది. దీంతో పాఠశాల స్థాయిలో విద్యార్థి చేసిన సైన్స్ ప్రదర్శన అక్కడితోనే ముగిసిపోతుంది. ఆ తర్వాత కొనసాగింపు లేదు. దీంతో విద్యార్థికి ఆసక్తి ఉన్నప్పటికీ జూనియర్, డిగ్రీ స్థాయిలో ఎగ్జిబిషన్ పోటీ లేదు. దీంతో విద్యార్థి కేవలం పుస్తకాలకే పరిమితమై పీజీ అనంతరం తన పరిశోధనలను పీహెచ్‌డీలోనే ఆరంభించేది. ఈ నేపథ్యంలో కళాశాల విద్యాశాఖ జిజ్ఞాస పేరుతో డిగ్రీ విద్యార్థులకు స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీ నిర్వహించి వారి ప్రతిభకు నగదు బహుమతులను అందజేయాలని విద్యాశాఖ నిర్ణయించడంపై కళాశాల సహాయక ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బహుమతి

ప్రాజెక్టు పోటీలో పాల్గొనడానికి డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు అర్హులు. పోటీకి ఒక్కో గ్రూపులో 5-6గురు విద్యార్థులు ఉంటారు. కళాశాల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను వరుసగా కనబర్చిన వారికి నగదు బహుమతులను విద్యాశాఖ అందిస్తుంది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.25 వేలు, అతనికి గైడ్‌గా వ్యవహరించిన అధ్యాపకుడికి రూ.5 వేలు అందజేస్తారు. అదే విధంగా ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి రూ.18 వేలు, గైడ్‌కు రూ.3 వేలు నగదు, జిల్లా స్థాయి విజేతకు ప్రోత్సహక బహుమతిని ఇస్తారు.

## పోటీ అంశం

విద్యార్థులు పోటీ అంశాన్ని వారే ఎంచుకోడానికి వీలు లేదు. ప్రపంచంలో ఉన్న సమస్యలు, సవాళ్లు వాటికి పరిష్కార మార్గాలను చూపే విధంగా ప్రాజెక్టును రూపొందించాలి. ఉదాహరణకు ఆర్థిక సమస్యలు, తీవ్రవా దం, వెనుకుబాటుతనం, నిరుద్యోగం తదితర సమస్య లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపైవిద్యార్థులు ప్రాజెక్టులను తయారు చేసి పోటీలో నిలవాలి.

## విద్యార్థులకు మంచి అవకాశం



విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం విద్యార్థులకు మంచి అవకాశం. ప్రతి ఒక్కరూ పరిశోధనలపై ఆసక్తి పెంచుకోడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. పరిశోధన రంగంపై పోటీ పెరుగుతుంది. దేశ అవసరాలకు, ఉన్నత విద్య చదివే వారితో పాటు డిగ్రీ కళాశాలల్లో విద్యాప్రమాణాలు మరింత మెరుగవుతాయి.

**- డాక్టర్ జైకిషన్ ఓజా, మంచిర్యాల డిగ్రీ కళాశాల భౌతికశాస్త్రం సహాయక ప్రొఫెసర్**



మన మంచిర్యాల
సాక్షి మంచిర్యాల
శుక్రవారం | డిసెంబర్ | 23 | 2016

# ఘనంగా రామానుజన్ జయంతి

**మంచిర్యాల స్పోర్ట్స్:**

**జి**ల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల గణితశాస్త్ర విభాగం అద్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని సహాయక ప్రొఫెసర్లు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా, సహాయక ప్రొపెసర్‌లు అశోక్, ఎంఏ మసూద్, ఎం రవికుమార్, మహేష్, మేఘమాల ఉన్నారు.

నస్పూర్:భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 130వ జయంతిని నస్పూర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. సీసీసీ సింగరేణి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ప్రభాకర్, సీనియర్ గణిత ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఝాన్సీ రాణి, చంద్రిక, రాములు పాల్గొన్నారు.

**సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..**

సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అనతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, ఉపాధ్యాలు రత్నకుమారి, సత్యనారాయణ, నస్రీన్ ఫాతిమా, స్రవంతి, ఎంపీటీసీ సభ్యులు అగ్గ భాగ్య మల్లేష్, వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి జనార్దన్.జాగృతి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి శ్రావణ్ పాల్గొన్నారు.




**నస్పూర్: రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న విద్యార్థులు**

దండేపల్లి: మండలం లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాసన్ రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.ఎంఈవో రాజయ్య , ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




**జన్నారం: మాట్లాడుతున్న ఎస్సై ప్రసాద్**

జన్నారం: చిన్నప్పటి నుంచి కష్టపడి పట్టుదలతో చదువుకు దేశంలో గుర్తింపు పొందిన వ్యక్తి శ్రీనివాస రామనుజమని ఎస్సై ప్రసాద్, ఎంఈవో విజయ్‌కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం శ్రీనివాస రామనుజం జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రామజనుజం జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజు, ఎన్‌సీసీ అధికారి కట్ట రాజమౌళి, కళాశాల కరస్పాండెంట్ అంజుతరావు, ప్రిన్సిపాల్ వేణు, లెక్కల మాస్టార్లు మురళి, మల్లేశ్ పాల్గొన్నారు.